03T

Question Booklet Sl. No. 1961101

Total No. of Printed Pages : 7

# TELUGU, Paper – I
## (First Language)
## (Composite Course)

సమయం : 3 గంటలు 15 నిమిషాలు

గరిష్ఠ మార్కులు : 70

సూచనలు :

1) విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

2) ప్రశ్నా పత్రాన్ని విద్యార్థులు చదువుకోవడానికి **15** ని॥లు సమయం ; సమాధానాలు వ్రాయడానికి **3** గ॥ల సమయం కేటాయింపబడింది.

3) భాషాంశాలకు సంబంధించిన **అతి లఘు** సమాధాన ప్రశ్నలకు, **బహుళైచ్ఛిక** ప్రశ్నలకు మరియు **సొంతవాక్యములకు** సంబంధించిన జవాబులను ప్రధాన సమాధాన పత్రంలోనే (Main Answer book) రాయాలి.

4) భాషాంశాలకు సంబంధించిన జవాబులను **ఒకేచోట**, వరుసక్రమంలో రాయాలి.

5) సమాధానములన్నీ స్పష్టముగాను, సరళ వ్యావహారిక భాషలోనూ ఉండేటట్లుగా రాయాలి.

I. భాషాంశాలు : [పదజాలం – వ్యాకరణాంశాలు] **(12 మార్కులు)**

1) క్రింది **అతి లఘు** ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులను వ్రాయండి. **(8×1=8 మార్కులు)**

అ) <u>దివిలో</u> నక్షత్రాలు ప్రకాశించాయి.
(గీత గీసిన పదానికి అర్థం రాయండి)

ఆ) పతిని సేవించుటయే వ్రతముగా కలది.
(అనే వ్యుత్పత్త్యర్థంగల పదాన్ని రాయండి)

ఇ) అందరికీ స్త్రీ పూజ్యారాలు.

(గీత గీసిన పదానికి రెండు పర్యాయ పదాలు రాయండి.

ఈ) రాజు కువలయానంద కరుడు

(గీత గీసిన పదానికి రెండు నానార్థ పదాలు రాయండి)

ఉ) పెద్దలపట్ల గౌరవం చూపాలి

(గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)

ఊ) ఉదయాన్నే గుడి తలుపులు తెరిచారు. దైవానికి సేవలు చేశారు. అంతలో ఒక గుణవంతురాలు వచ్చింది. స్వామిని పూజించి వెళ్ళింది – ఈ వాక్యాలలోని రుగాగమ సంధి పదాన్ని గుర్తించి రాయండి.

ఋ) సూర్యచంద్రులు మనకు ప్రత్యక్ష దైవాలు

(గీత గీసిన పదానికి సమాసం పేరును రాయండి)

ౠ) బాగా చదివితే మార్కులు వస్తాయి.

(ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము ?)

2) క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని రాయండి.

(2×1=2 మార్కు

అ) శ్రీమంత్ చొక్కా మల్లె పూవులా తెల్లగా ఉంది. ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

A) ఉపమాలంకారం

B) రూపకాలంకారం

C) శ్లేషాలంకారం

ఆ) చిక్కని – ఇది ఏ గణము ?

A) 'జ' గణము

B) 'భ' గణము

C) 'మ' గణము

3) ఈ క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలు రాయండి. (2×1=2 మార్కులు)

అ) తునాతునకలు.

ఆ) సాన్నిధ్యం

## II. అవగాహన – ప్రతిస్పందన. (20 మార్కులు)

4) క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. (1×5=5 మార్కులు)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులి ట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్.

(లేదా)

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నా తల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు ; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

5) క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (5×1=5 మార్కులు)

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?
విశ్వదాభిరామ ! వినుర వేమ !

ప్రశ్నలు :

అ) అల్పుడు ఎలా మాట్లాడుతాడు ?

ఆ) సజ్జనుడు ఎలా మాట్లాడుతాడు ?

ఇ) కంచు మ్రోగునట్లు ఏది మ్రోగదు ?

ఈ) ఈ పద్యంలోని మకుటం ఏది ?

ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది ?

6) క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (5×1=5 మార్కులు)

మన ఆంధ్రప్రదేశ్‌లో చాలా పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. అవి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. వాటిలో 'త్రిపురాంతకం' అనేది ఒకటి. త్రిపురాంతకం ప్రకాశం జిల్లాలో ఉంది. ఇక్కడ త్రిపురాంతకేశ్వరుడు ఒకకొండపై భాగంలో స్వయంభువుగా వెలసి ఉన్నాడు. త్రిపురాంతక క్షేత్రం శ్రీశైల క్షేత్రానికి తూర్పు ద్వారంగా పరిగణించబడుతుంది. త్రిపురాంతకుడు రెడ్డిరాజుల ఇలవేల్పు. కొండ పైన ఆలయం సమీపంలో ఒక సొరంగ మార్గం ఉంది. మునులు ఇక్కడి నుండి శ్రీశైలానికి వెళ్ళేవారట.

కొండ దిగువన ఒక పెద్ద చెరువు ఉంది. ఇక్కడ బాలా త్రిపుర సుందరి దేవాలయం ఉంది. ఈ ఆలయం శ్రీచక్రం ఆకారంలో నిర్మించబడింది. ఆలయ పరిసరాల్లో కదంబ వృక్షాలు కనువిందు చేస్తాయి. ఇక్కడ దసరా, కార్తీక మాసం, శివరాత్రి రోజుల్లో ప్రత్యేకంగా ఉత్సవాలు జరుగుతాయి.

ప్రశ్నలు :

అ) త్రిపురాంతకం ఏ జిల్లాలో ఉంది ?

ఆ) త్రిపురాంతకంలో వెలసి ఉన్నది ఎవరు ?

ఇ) త్రిపురాంతకేశ్వరుడు ఏ రాజులకు ఇలవేల్పు ?

ఈ) బాలా త్రిపురసుందరి దేవాలయం ఏ ఆకారంలో నిర్మించబడింది ?

ఉ) ఆలయ పరిసరాల్లో ఏ వృక్షాలు కనువిందు చేస్తాయి ?

7) క్రింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లు రాయండి. (5×1=5 మార్కులు)

అ) బాలురైన రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.

ఆ) శ్రీరామ పట్టాభిషేకం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకొంది.

ఇ) రామ సుగ్రీవులు కిష్కింధలో అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

ఈ) హనుమంతుడు లంకలో సుందరమైన అశోకవనాన్ని ధ్వంసం చేశాడు.

ఉ) రామరావణులు యుద్ధ భూమిలో భీకరంగా పోరాటం చేశారు.

- సృజనాత్మకత. (38 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు రాయండి.

(9×2=18 మార్కులు)

8) ఎఱ్ఱన గురించి కవి పరిచయం రాయండి.

9) 'వచన కవిత' ప్రక్రియను వివరించండి.

10) 'బోయి భీమన్న' గురించి కవి పరిచయం రాయండి.

11) 'పీఠిక' ప్రక్రియను వివరించండి.

12) 'కాలం చాలా విలువైనది' - ఎందుకు ? వివరించండి.

13) చిత్రగ్రీవం గురించి ఆశ్చర్యం కలిగించిన విషయాలేవి ?

14) 'సీత' పాత్ర స్వభావాన్ని వివరించండి.

15) "నీ చేతిలో చావడం కంటే శ్రీరాముని చేతిలో చావడమే మంచిది" - అని మారీచుడు రావణునితో పలకడాన్ని బట్టి మీరేమి గ్రహించారు ?

16) అంగద రాయబారాన్ని గురించి రాయండి.

ఆ) క్రింది ప్రశ్నలకు **పది** వాక్యములు **మించకుండా వ్యాసరూప** సమాధానాలు రాయండి.

(4×5=20 మార్కులు)

17) 'మాతృభావన' పాఠ్యభాగం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని, అతని గుణగణాలను వివరించండి.

(లేదా)

కోపము వల్ల కలిగే అనర్థాలను, భిక్ష పాఠ్యభాగం ఆధారంగా వివరించి రాయండి.

18) గోరంత దీపాలు పాఠ్యభాగం ఆధారంగా వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పతనాన్ని గురించి రాయండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" – దీనిని సమర్థించి రాయండి.

19) వాలి సుగ్రీవుల వైరానికి గల కారణాలను గురించి రాయండి.

(లేదా)

రామాయణంలో మీకు నచ్చిన పాత్రలు ఏవి ? అవి ఎందుకు నచ్చాయో వివరించండి.

20) మీ పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ముఖ్య అతిథిగా వస్తున్నారు. వారిని ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నల జాబితాను రూపొందించండి.

(లేదా)

పేదలకు దానం చేయడం వల్ల మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

---